క్లుప్తంగా

రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక



విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ముదిగొండ: మండలపరిధిలోని బాణాపురం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థి యశ్వంత్ మహబూబ్‌నగర్‌లో జరిగే రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు ఈ.వెంకట్రామిరెడ్డి మంగళవారం తెలిపారు. ఈ మేరకు యశ్వంత్‌ను ఉపాధ్యాయులు అభినందించారు.

బీఆర్ఎస్ శిబిరంలో నైరాశ్యం



మాట్లాడుతున్న కార్యకర్తలు

మధిర: పోలింగ్ సమీపిస్తున్న వేళ మధిర బీఆర్ఎస్ శిబిరంలో నైరాశ్యం నెలకొన్నట్లు సమాచారం. మంగళవారం ఎన్నికల ప్రచారం ముగిశాక నియోజకవర్గ పరిధిలోని మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. ఆర్థికసాయం విషయంలో తమ అభ్యర్థికి అన్యాయం జరిగిందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. మధిర బీఆర్ఎస్ అభ్యర్థి కమల్‌రాజ్ ఎన్నికల ఖర్చుకు ఆర్థిక సాయం అందకుండా కొందరు కుట్ర పన్నారని ఆరోపించారు. దీంతో పార్టీ కార్యాలయం వద్ద కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.

ఘనంగా పడిపూజ



పూజలు చేస్తున్న మాలధారులు

తల్లాడ: మండలంలోని నరసింహారావుపేట గ్రామంలో మంగళవారం అయ్యప్ప పడి పూజ మహోత్సవం ఘనంగా జరిగింది. గురుస్వామి పిన్ని శ్రీనివాసరావు 18వ పడి సందర్భంగా పడి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా 18 మెట్లు నిర్మించి జ్యోతి వెలగించారు. అర్చకులు అనిపెద్ది సుబ్రమణ్యశర్మ ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. కోదాడ గురుస్వామి, భాస్కర్ పాడిన భక్తి గేయాలు అలరించాయి.

అమ్మానాన్నలతో ఓటు వేయిస్తాం..



తండ్రికి ఓటరు పత్రం చదివి వినిపిస్తున్న చిన్నారి

కొణిజర్ల: ఈ సారి ఎన్నికల్లో అమ్మానాన్నలతో తప్పక ఓటు వేయిస్తామని చిన్నారులు చెబుతున్నారు. మండలంలోని పలు పాఠశాలల చిన్నారులు తమ తమ తల్లిదండ్రులతో ఓటు వేయిస్తామని చెప్పే ఓటరు అస్యూరెన్స్ పై సంతకాలు చేసి ఓటు విలువ వారికి తెలిసేలా చదివి వినిపించారు. పలు పాఠశాలల చిన్నారులు తమ తమ తల్లిదండ్రుల సంతకాలు తీసుకున్నారు.

ఉద్యమకారులకు పెద్దపీట

తల్లాడ: కాంగ్రెస్ పార్టీ తెలంగాణా ఉద్యమకారులకు పెద్దపీట వేసిందని, తెలంగాణా రాష్ట్రంలో ప్రజాస్వామ్యం రావాలంటే కాంగ్రెస్ గెలవాలని తెలంగాణా ఉద్యమ కారుల స్టీరింగ్ కమిటీ రాష్ట్ర చైర్మన్ కేవీ కృష్ణారావు అన్నారు. మండలకేంద్రంలో మంగళవారం జరిగిన ఉద్యమ కారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణాలో పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ అన్ని రంగాల్లో విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ కారుల జిల్లా కమిటీ చైర్మన్ బచ్చల పద్మాచారి, భూక్యా రాంబాబునాయక్, రాయల రాము, బట్టు రాజేందర్, షేక్ మస్తాన్, షేక్ మహ్మద్, షేక్ నాగుల్ మీరా, షేక్ అక్బర్, నాగుల్‌మీరా, దొడ్డా శ్రీనివాసరెడ్డి, నున్నా రామారావు, పొట్టేటి బ్రహ్మారెడ్డి, అడపా అనీల్, పరుచూరి సురేష్ కృష్ణ, రావుల గోపిగౌడ్ పాల్గొన్నారు.

హోంగార్డ్ మృతి

తల్లాడ: తల్లాడకు చెందిన హోంగార్డ్ షేక్ జానీ (40) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ మేరకు జానీ మృతదేహాన్ని హోంగార్డ్‌ల ఆర్ఐ ఎం.సురేష్ సందర్శించి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని తెలిపారు. నివాళులర్పించిన వారిలో ఇన్‌చార్జ్ హెడ్‌కానిస్టేబుల్ దత్తురం, పీఎల్‌సీ మహబూబ్ ఆలీ పాల్గొన్నారు.

ఇక పోలింగే తరువాయి..

ఎన్నికలకు చకచకా ఏర్పాట్లు
- పోలింగ్ సామగ్రి సిద్ధం
- ఈవీఎంల కమీషనింగ్ పూర్తి



సిద్ధమైన పోలింగ్ సామగ్రి కిట్లు

సత్తుపల్లి టౌన్: ఈనెల 30న జరగనున్న శాసనసభ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. ఇప్పటికే బ్యాలెట్ యూనిట్లు పరిశీలించి ఈవీఎం కమీషనింగ్ చేపట్టారు. అలాగే, పోలింగ్ సామగ్రి సమకూర్చి బుధవారం అధికారులకు పంపిణీ చేయడంపై దృష్టి సారించారు. సత్తుపల్లి రిటర్నింగ్ అధికారి అశోక్ చక్రవర్తి ఆధ్వర్యాన స్థానిక జ్యోతి నిలయం పాఠశాల ప్రాంగణంలో బ్యాలెట్ పేపర్లు పెట్టడం(కమీషనింగ్) ప్రక్రియ ను పూర్తి చేశారు. ఏయే పోలింగ్ కేంద్రాలకు ఎన్ని యూనిట్లు పంపించాలో లెక్క తేల్చారు.

పోలింగ్ సామగ్రి సిద్ధం..

సత్తుపల్లి నియోజకవర్గంలో 292 పోలింగ్ కేంద్రాలతో పాటు అదనంగా రిజర్వ్‌డ్‌లో 29తో కలిపని 321 పోలింగ్ మెటీరియల్ కిట్లను అధికారులు సిద్ధం చేశారు. ఇందులో కవర్లు, ఫారాలు, ఓటింగ్ కంపార్టుమెంట్లు, పెన్నులు, బ్లేడ్, కట్టర్ తదితర వస్తువుల కిట్లను పోలింగ్ సిబ్బందికి అందించేందుకు ఏర్పాట్లు పూర్తిచేశారు. ప్రత్యేకంగా పోలింగ్ అధికారురలు ఉపయోగించే పెన్నులు, పెన్సిల్, రబ్బర్, సీలు వేసే లక్క స్టాంప్ ప్యాడ్‌వంటి వస్తువులతో మరో బాక్స్ ఏర్పాటు చేశారు. అదే విధంగా ప్రతీ పోలింగ్ కేంద్ర వద్ద డమ్మీ బ్యాలెట్ యూనిట్లు పెట్టి ఓటర్లకు అవగాహన కల్పించనున్నారు. అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఎంఏ.రాజు పర్యవేక్షణలో ఈ పనులు చివరి దశకు చేరాయి.

వెల్ఫేర్ కిట్లు..

ఈసారి ఎన్నికల విధులు నిర్వర్తించే ఉద్యోగులకు కలెక్టర్ గౌతమ్ చొరవతో వెల్ఫేర్ కిట్లు ఇవ్వనున్నారు. ఇందులో దోమలు నివారించే ఆల్ ఔట్, కొబ్బరి నూనె, దువ్వెన, అద్దం, షాంపులు, సబ్బులు, పేస్ట్ ఉంటాయి. ఇక వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యాన అవసరమైన మందులతో కూడిన మరో కిట్ కూడా ఇవ్వనున్నారు.

డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ఏర్పాటు

సత్తుపల్లి టౌన్: సత్తుపల్లి నియోజకవర్గ ఎన్నికల పోలింగ్ మెటీరియల్ పంపిణీకి స్థానిక జ్యోతి నిలయం పాఠశాలలో రిటర్నింగ్ అధికారి అశోకచక్రవర్తి ఆధ్వర్యాన్న మంగళవారం డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో 14 కౌంటర్లు, 27స్పెషల్ కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు ఆర్‌వో తెలిపారు.

సామగ్రి సన్నద్ధం..!

- డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌కు ఎన్నికల సామగ్రి
- పోలింగ్ కేంద్రాల వారీగా ప్యాకింగ్ చేస్తున్న సిబ్బంది
- 1,124 మంది సిబ్బంది, 22 రూట్లు, 54 మంది సూక్ష్మ పరిశీలకులు



ఈవీఎం యూనిట్లను పరిశీలిస్తున్న అధికారులు

వైరా: రేపు జరగనున్న ఎన్నికలకు సంబంధించి వైరా అసెంబ్లీ ఎన్నికల సామగ్రి డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌గా ఉన్న వైరాలోని గురుకుల బాలికల రెసిడెన్షియల్ పాఠశాలకు చేరుకున్నాయి. సామగ్రిని పోలింగ్ కేంద్రాల వారీగా పంపిణీ చేసేందుకు ఇప్పటికే సిబ్బంది అంతా సిద్ధం చేశారు. నియోజకవర్గంలో మొత్తం 252 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ఒక్కో పోలింగ్ కేంద్రంలో ప్రిసైడింగ్ అధికారి మొదలుకుని సిబ్బంది పదిమంది వరకు పనిచేయనున్నారు.

పోలింగ్ కేంద్రాల వారీగా ప్యాకింగ్..

ఐదు మండలాల పరిధిలో 252 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి సామగ్రిని విడివిడిగా ప్యాకింగ్ చేశారు. ఇందుకు ఇప్పటికే ఎన్నికల సిబ్బంది తమ వంతు విధులు పూర్తి చేశారు. నేడు ఎన్నికల సామగ్రిని పీఓలకు అప్పగించనున్నారు.

వీవీ ప్యాట్‌లో గుర్తుల ఫీడింగ్...

ఎన్నికలకు సంబంధించి వీవీప్యాట్ యంత్రాల్లో అభ్యర్థుల గుర్తులను ఇప్పటికే ఫీడింగ్ చేశారు. ఈ ఎన్నికల్లో ఈవీఎంలో ఓటు వేశాక ఎవరికి ఓటు వేసింది. తెలుసుకునేందుకు వీలుగా వీవీప్యాట్‌లను ఏర్పాటు చేస్తున్న విషయం తెలిసిందే. నియోజకవర్గానికి కేటాయించిన వీవీప్యాట్ మిషన్‌లలో బెల్ ప్రతినిధులు ఎన్నికల రిటర్నింగ్ అధికారి సమక్షంలో 12 మంది అభ్యర్థులకు సంబంధించిన గుర్తులను వాటిలో నిక్షిప్తం చేశారు. అదే విధంగా ఈవీఎం మిషన్‌లోనూ అభ్యర్థులు ఫోటోలు, పేర్లు, గుర్తులను నమోదు చేశారు.

22 రూట్లు...1,124 మంది సిబ్బంది

నియోజకవర్గంలో మొత్తం 252 పోలింగ్ కేంద్రాలకు గాను ఎన్నికల అధికారులు 22 రూట్లుగా విభజించారు. 1,124 మంది సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొననున్నారు. వీరితో పాటు మరో 300 మంది సీఆర్‌పీఎఫ్ దళాలు, మధ్యప్రదేశ్ పోలీసులు బందోబస్తు నిర్వహించనున్నారు. 54 మంది మైక్రో అబ్జర్వర్లు ముగ్గురు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లతో పాటుగా 352 వీవీ ప్యాట్లు, 325 కంట్రోలు యూనిట్లు, 315 బ్యాలెట్ యూనిట్లు సిద్ధం చేశారు. స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో ఉదయం 9 నుంచి పోలింగ్ సిబ్బందికి సామగ్రి అందించనున్నారు. మొదట నియోజకవర్గంలోని కారేపల్లి, తర్వాత జూలూరుపాడు, ఏన్కూరు, కొణిజర్ల, వైరా మండలాల పోలింగ్ సిబ్బందికి ఎన్నికల సామగ్రి అందించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇప్పటికే పోస్టల్ బ్యాలెట్‌లు నియోజకవర్గంలో 2,076 మంది వినియోగించుకున్నట్లు అధికారులు తెలిపారు. రిటర్నింగ్ అధికారి బి.సత్యప్రసాద్, ఎన్నికల సిబ్బందికి పలు దఫాలు శిక్షణ పూర్తి చేసి ప్రశాంత ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు.

హ్యాట్రిక్ విజయం అందించాలి



ర్యాలీలో ఎంపీ బండి పార్థసారథిరెడ్డి, అభ్యర్థి సండ్ర, నాయకులు

వేంసూరు: ప్రతీ ఇంటికీ అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందించిన సీఎం కేసీఆర్‌కు హ్యాట్రిక్ విజయం అందించాలని ఎంపీ బండి పార్థసారథిరెడ్డి, ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కందుకూరులో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం అన్నివర్గాల ప్రజల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పని చేసిందన్నారు. నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ పని చేసిన సండ్రను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు పాలా వెంకటరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి, సర్పంచ్ బూరుగు నాగేశ్వరరావు, ఉపసర్పంచ్ మందపాటి వెంకటరెడ్డి, గొర్ల ప్రభకర్ రెడ్డి, తెలగరపు అప్పారావు, బండి జగదీష్‌రెడ్డి, జుబ్బురు నాగరాజు తదితరులు నాయకులు పాల్గొన్నారు.



కల్లూరురూరల్: ప్రచారం చేస్తున్న నాయకులు

కల్లూరురూరల్: సండ్ర గెలుపు కోరుతూ మండలంలోని పుల్లయ్యబంజర, కప్పలబంజరలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు.

ముగిసిన ప్రచార పర్వం..

అసెంబ్లీ ఎన్నికలు నేపథ్యంలో ప్రచారం పర్వం మంగళవారం ముగిసింది. ఈ సందర్భంగా అభ్యర్థులు నిర్ణీత సమయంలో ప్రచారం పూర్తిచేశారు.

సీపీఎం నాయకులు..

బోనకల్: మధిర సీపీఎం అభ్యర్థి పాలడుగు భాస్కర్‌ను గెలిపించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు పొన్నం వెంకటేశ్వరావు అన్నారు. పాలడుగు విజయాన్ని కాంక్షిస్తు మండల వ్యాప్తంగా మంగళవారం భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. సీపీఎం నాయకులు దొండపాటి నాగేశ్వరావు,చింతలచెర్వు కోటేశ్వరావు,కొరివి,బందం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

చింతకాని: పాలడుగు భాస్కర్ విజయాన్ని కాంక్షిస్తూ మండలంలో సీపీఎం మండల నాయకులు బైక్ ర్యాలీని నిర్వహించారు. ర్యాలీని పార్టీ సీనియర్ నాయకులు సామినేని రామారావు, మండల కార్యదర్శి మడుపల్లి గోపాలరావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వత్సవాయి జానికి రాములు, తోటకూరి వెంకటనర్సయ్య, రాచబంటి రాము, బల్లి చినవీరయ్య, ఆలస్యం రవి, నన్నక కృష్ణమూర్తి, మద్దిని బసవయ్య, కాటబత్తిన వీరబాబు, షేక్ జానిమియా, లింగం కోటేశ్వరరావు, వాకా సీతారామిరెడ్డి, బుచ్చిబాబు, పంగా గోపయ్య, పులి యజ్ఞనారాయణ, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

వైరారూరల్: మండలంలోని కొస్టాల గ్రామంలో సీపీఎం అభ్యర్థి భూక్యా వీరభద్రం ప్రచారం నిర్వహించారు. బొంతు రాంబాబు, సుంకర సుధాకర్, మల్లెంపాటి వీరభద్రం, ఇమ్మడి సుధీర్, మల్లెంపాటి రామారావు, గుమ్మా నరసింహారావు తదితరులున్నారు.

తల్లాడ: సత్తుపల్లి సీపీఎం అభ్యర్థి మాచర్ల బారతి ఆధ్వర్యంలో మండలవ్యాప్తంగా ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లాడలో జరిగిన సమావేశంలో సీపీఎం జాతీయ నాయుకులు సాయిబాబా మాట్లాడుతూ.. భారతిని గెలిపించాలనీ కోరారు. మాదినేని రమేష్, తాతా భాస్కర్‌రావు, అయినాల రామలింగేశ్వర్‌రావు, శీలం సత్యనారాయణరెడ్డి, సత్తెనపల్లి నరేష్, షేక్ మస్తాన్, నల్లమోతు మోహన్‌రావు, శీలం ఫకీరమ్మ, తమ్మిశెట్టి నాగమణి పాల్గొన్నారు.

ముదిగొండ: మధిర సీపీఎం అభ్యర్థి పాలడుగు భాస్కర్ విజయాన్ని కాంక్షిస్తూ సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలో మంగళవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. కమలాపురం, వనంవారికిష్టాపురం నుంచి ప్రారంభమైన ర్యాలీ మండలంలోని గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. నాయకులు వాసిరెడ్డి వరప్రసాద్, బండి పద్మ, మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, మంకెన దామోదర్, వెంకయ్య, మరికంటి వెంకన్న, ఇరుకు నాగేశ్వరరావు, బట్టు రాజు, మెట్టెల సతీష్, భద్రయ్య, ఉపేందర్‌లు పాల్గొన్నారు.

ఓటుపై విద్యార్థుల అవగాహన



ఓట్ అక్షర రూపంలో కూర్చున్న విద్యార్థులు

ఎర్రుపాలెం: మండలంలోని మీనవోలు గ్రామంలోని శ్రీభాస్కర విద్యానికేతన్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మంగళవారం ఓటర్లకు ఓటుపై అవగాహన కల్పించారు. పాఠశాల ఆవరణలో 'ఓట్' అక్షర రూపంలో కూర్చుని ప్రదర్శన చేశారు. ఓటర్లల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు విద్యార్థులు ఈప్రదర్శన చేసినట్లు కరస్పాండెంట్ బి.సూర్యనారాయణ తెలిపారు. ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైరా అభివృద్ధే ధ్యేయం



మాట్లాడుతున్న రాందాస్‌నాయక్

కారేపల్లి: తనని గెలిపిస్తే వైరా అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తానని వైరా కాంగ్రెస్ అభ్యర్థి మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. మంగళవారం కారేపల్లిలో ఆయన ప్రచారం నిర్వహించారు. ఆరు గ్యారంటీలతో ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకుందామన్నారు.

ఏన్కూరు: మండల పరిధిలోని తూతకలింగన్నపేటలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాళోతు రాందాస్‌నాయక్ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాశం శ్రీనివాసరావు, నాయకులు గిద్దగిరి సత్యనారాయణ, ప్రభావతి రెడ్డి పాల్గొన్నారు.

ఏడాదిలోపే సత్తుపల్లి జిల్లా చేస్తా..



బాండ్ పేపర్‌తో హామీలు ప్రకటిస్తున్న నంబూరి రామలింగేశ్వరరావు

సత్తుపల్లిటౌన్: అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే సత్తుపల్లి జిల్లా ఏర్పాటు చేస్తామని సత్తుపల్లి బీజేపీ అభ్యర్థి నంబూరి రామలింగేశ్వరరావు బాండ్ పేపర్ మీద రాసి హామీ ఇచ్చారు. మంగళవారం సత్తుపల్లి పట్టణంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చినా, రాకపోయినా తాను బీజేపీలో కొనసాగుతానని స్పష్టం చేశారు. నాయుడు రాఘవరావు, సుదర్శన్ మిత్రా, మధుసూదన్‌రావు, మట్టా ప్రసాద్, నాగస్వామి, పాలకొల్లు శ్రీను, నరసింహారావు, రెహ్మతుల్లా పాల్గొన్నారు.

మధిరలో ఎగిరేది కాంగ్రెస్ జెండానే..

మధిరరూరల్: రానున్న ఎన్నికల్లో మధిరలో కాంగ్రెస్‌జెండా ఎగరబోతుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మండలంలోని నిదానపురం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు బాదా శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఎర్రం శ్రీనివాస్ రెడ్డి తదితరులు మంగళవారం సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. విజయం సాధించనున్న కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ తెలిపారు.



మధిరరూరల్: పార్టీలో చేరిన వారితో భట్టి

ఎర్రుపాలెం: మధిరలో సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క గెలుపు ఖాయమని రాష్ట్ర యువజన నాయకులు లోకేష్‌యాదవ్, డీసీసీబీ డైరక్టర్ అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, మండల కమిటీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని రాజులదేవరపాడు గ్రామంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పీసీసీ మెంబర్ శీలం ప్రతాపరెడ్డి, నాయకులు బండారు నర్సింహారావు, శ్రీనివాసరావు, శీలం శ్రీనివాసరెడ్డి, అనుమోలు కృష్ణారావు, వేజండ్ల సాయి, మల్లెల లక్ష్మణరావు, కంచర్ల వెంకటనర్సయ్య, గుడేటి బాబురావు, శీలం వెంకట్రామిరెడ్డి, నాగిరెడ్డి, రాజీవ్‌గాంధీ, తదితరులున్నారు.

ఆదేవిధంగా భట్టి విక్రమార్కను గెలుపు కోరుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం చేశారు. మండలాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నాయకులు సూరం శెట్టి భాస్కరరావు , షేక్ ఇస్మాయిల్, మల్లెల లక్ష్మణరావు, జానీ, ఆకుల నాగేశ్వరావు, బుర్రా నారాయణ, సూరంశెట్టి రాజేష్, జానకి శివ, షేర్ అలీ, నర్సిరెడ్డి, కూరెళ్ల శంకర్, దూపగుంట్ల పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.



ఎర్రుపాలెం: సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ఆడపడుచుగా ఆదరించండి..

సత్తుపల్లిటౌన్: మీ ఇంటి ఆడపడుచుగా ఆశీర్వదించండి అని సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. సత్తుపల్లిలో మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలో అన్ని వార్డులలో రోడ్డు షో నిర్వహించి రింగ్‌సెంటర్‌లో మాట్లాడారు. దళిత మహిళను ఎదుర్కోలేక ఓటమి భయంతో కార్పొరేట్ శక్తులను దింపారని విమర్శించారు. అందరికీ నిత్యం అందుబాటులో ఉంటామని, సత్తుపల్లి అభివృద్ధికి పాటుపడతామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మట్టా దయానంద్, చల్లగుళ్ల నరసింహారావు, దండు ఆదినారాయణ, ఎండీ.కమల్‌పాషా, పోట్రు సరస్వతి, ఉడతనేని అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

క్రిస్టియన్ కౌన్సిల్ మద్దతు..

రాష్ట్రంలోని కాంగ్రెస్ అభ్యర్థులతో పాటు సత్తుపల్లిలో డాక్టర్ మట్టా రాగమయికి మద్దతు ఇస్తున్నట్లు నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ జాతీయ పొలిటికల్ వింగ్ అధ్యక్షుడు అలవాల కరుణాకర్ అన్నారు. సత్తుపల్లిలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. క్రైస్తవ సమాజం అభివృద్ధికి అధికార పార్టీ చేసిందేమీ లేదని, ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకే క్రైస్తవుల మద్దతు ఉంటుందన్నారు. హైదరాబాద్‌లో క్రిష్టియన్ భవనం ఇంతవరకు నిర్మించకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ విస్మరించారన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ పొలిటికల్ వింగ్ అధ్యక్షుడు పింగలి సామేలు, బీ.వరప్రసాద్, ఏ.శ్యాంసన్, రవికిరణ్, ప్రసన్నకుమార్, జాన్‌మార్క్, ఏసుపాదం, మాథ్యూస్ తదితరులు పాల్గొన్నారు.



కల్లూరురూరల్: తాళ్లూరు వెంకటాపురం ప్రచారంలో మాట్లాడుతున్న రాగమయి

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి

- 144 సెక్షన్ అమలు
- గ్రామాల్లో భద్రతాదళాల కవాతు

వైరా: అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతలు పరిరక్షించాలని వైరా సీఐ సాగర్ నాయక్ అన్నారు. ఈ మేరకు మంగళవారం వైరాలో కేంద్ర బలగాలు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గంలో 144 సెక్షన్ అమలు లో ఉన్న ప్రజలు శాంతి భద్రతలకు విఘాతం కలిగించొద్దన్నారు. ఈ కార్యక్రమంలో వైరా ఎస్సై మేడా ప్రసాద్, సీఆర్‌పీఎఫ్ బెటాలియన్ , పోలీసులు పాల్గొన్నారు

కొణిజర్ల: ప్రశాంత ఎన్నికల నిర్వహణ నిమిత్తం కొణిజర్లలో పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై జె.శంకరరావు మాట్లాడుతూ... 144 సెక్షన్ అమలులో ఉందని కావున ప్రజలు అనవసరంగా బయట గుంపులుగా తిరగొద్దన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బలగాలు, స్థానిక పోలీసులు పాల్గొన్నారు.



వైరా: కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

ఎర్రుపాలెం: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం సాయంత్రం 5గంటల నుంచి మండలంలోని అన్ని గ్రామాల్లో 144 సెక్షన్‌ను అమలు చేసినట్లు ఎస్సై ఎం.సురేష్ తెలిపారు. ఈ మేరకు మండలకేంద్రంలో పోలీసు కవాతు నిర్వహించారు. ఈ నెల 30 సాయంత్రం వరకు మద్యం దుకాణాలను మూసివేయాలన్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన నాయకులు సొంతూళ్లకు వెళ్లిపోవాలని, విరుద్ధంగా పాటించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కొణిజర్లలో..

ఏన్కూరు: ప్రజలు ఎన్నికల నిబంధనలు పాటించాలని ఎస్సై బాదావత్ రవి కోరారు. మండల పరిధిలోని గార్లఒడ్డులో పోలీస్‌కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

ముదిగొండ: మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన వల్లభి, గంధసిరి, కమలాపురం గ్రామాల్లో భద్రాతా దళాలు కవాతు నిర్వహించారు. స్ట్రైకింగ్ ఫోర్స్ సీఐ బాబు, ఎస్సై నరేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఎర్రుపాలెంలో..



ఏన్కూరు: గార్లఒడ్డులో..



ముదిగొండ: గంధసిరిలో..